జెఎన్‌టియులో 6న స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల, ఓటీపీఆర్ఐ కళాశాల, మేనేజ్‌మెంట్ కళాశాలలో మిగిలిన కన్వీనర్ కోటా సీట్లకు స్పాట్ అడ్మిషన్లను ఈ నెల 6వ తేదీన నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ అడ్మిషన్ బి.ఈశ్వర్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులకు ఎపి పీజీ సెట్-2022, ఏపీఐ సెట్-2022లో అర్హత సాధించి సంబంధిత డిగ్రీ నందు ఉత్తీర్ణులైన వారు మాత్రమే ఈ కోర్సులకు అర్హులని తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి గల విద్యార్థులు అన్ని ఒరిజినల్ సరిఫికెట్లతో పాటు జిరాక్స్ కాపీలను తీసుకుని 6వ తేదీ రావాలన్నారు. ప్రాసెసింగ్ ఫీజు-డైరెక్టర్ అఫ్ అడ్మిషన్స్ పేరు మీద చెల్లించాల్సి ఉందన్నారు. సీటు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజును ది రిజిస్ట్రార్ జేఎన్టీయూ ఏ పేరు మీద చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు జేఎన్టీయూ పరిపాలన భవనం వద్దకు రావాలన్నారు. మరిన్ని వివరాలకు www.jntua.ac.in వెబ్ సైట్‌ను సందర్శించగలరు. స్పాట్ అడ్మిషన్ సీటు పొందిన విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్‌కు అర్హులు కాదు తెలిపారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఐక్య విద్యార్థి సంఘం నాయకులు

సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై పోరాటం

రౌండ్‌టేబుల్ సమావేశంలో ఐక్య విద్యార్థి సంఘం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించనున్నట్లు పలు విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యలు, పరిష్కారంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నాడు అనంతపురం జెవివి కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృధ్వీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా రెడ్డి, తెలుగు యువత నాయకులు బ్రహ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో వెనకబడిన బీసీ, ఎస్టీ, ఎస్సీ కుటుంబాలకు సంబంధించిన లక్షలాది మంది విద్యార్థులు సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ విద్యాభ్యాసం సాగిస్తున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై సీతకన్ను వేసిందన్నారు. హాస్టళ్ల నడ్డి విరిచే చర్యలకు పూనుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టళ్లలో స్థానికంగా వార్డెన్లు నివాసం ఉండడం లేదన్నారు. నిత్యావసర సరుకులను పంపిణీ చేసే ఏజెన్సీలు కూడా నాశిరకం సరుకులను అందించి విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా విద్యార్థులకు రావాల్సిన మెస్, కాస్మోటిక్ ఛార్జీలు రాలేదన్నారు. 2018 ధరలకు అనుగుణంగా వస్తున్న మెస్, కాస్మోటిక్ ఛార్జీలే ఇప్పటికీ ఇస్తున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వీటిని పెంచాలని డిమాండ్ చేశారు. నాడు-నేడు పేరుతో పాఠశాలు, హాస్టళ్ల గోడలకు రంగులు వేసినంత మాత్రాన అభివృద్ధి కాదన్నారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న హాస్టళ్లకు బాడుగలు కూడా చెల్లించలేదంటే రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులపై ఎలాంటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. విద్యార్థులకు బెడ్‌షీట్లు, ప్లేట్లు, గ్లాసులు, ట్రంకు పెట్టెలను వెంటనే మంజూరు చేయాలన్నారు. హాస్టళ్లలోనూ నాడు-నేడు కింద అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. అద్దె భవనాల్లో నడుపుతున్న హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని కోరారు. సరైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నగర్ కార్యదర్శి రమణయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, అజయ్, నాగభూషణ్, రవికాంత్, అనీఫ్, విజయ్, బీసీ ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ సంఘం నాయకులు దిలీప్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

పింఛన్‌తో జీవన భద్రత పెంపు

మంత్రి ఉషశ్రీ చరణ్

నూతన పింఛన్లను పంపిణీ చేస్తున్న మంత్రి ఉష శ్రీచరణ్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

పేద ప్రజల జీవన భద్రతా ప్రమాణాలను పెంచేలా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అర్హులందరికీ పింఛన్లను పంపిణీ చేస్తున్నారని మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. బుధవారం ఉదయం కంబదూరులో నిర్వహించిన పింఛన్ల పెంపు వారోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. కొత్త పింఛన్ లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాదయాత్రలో చెప్పిన మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పింఛన్ మొత్తాన్ని పెంచుతున్నారని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల రూ.2,750కు పింఛన్‌ను పెంచి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. పింఛన్ కోసం ఏ ఒక్కరినీ ప్రాధేయపడకుండా అర్హత ప్రామాణికంగా అందరికీ ఇస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులకు నూతన పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భస్థ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి-ఉరవకొండ

గర్భస్థ నిర్ధారణ పరీక్షలు చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సిహెచ్ఒ నాగ రంగయ్య పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్‌లో గ్రామస్థాయి గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా గర్భంలో ఆడ శిశువు ఉన్నట్లు గుర్తించి అబార్షన్ చేయించుకుంటున్నారన్నారు. ఇలా చేయడం వల్ల గర్భిణులకు ప్రాణాప్రాయం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఆడపిల్లల నిష్పత్తి తగ్గిపోయి ఎన్నో అనర్థాలకు దారితీస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భస్థ నిర్ధారణ పరీక్షలు, బలవంతపు అబార్షన్లు లాంటి సమస్యలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, అపోహాలు తొలగించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అప్రమత్తం చేస్తోందని గుర్తు చేశారు. గర్భిణులు ఎలాంటి సమస్యలు ఎదురైనా వైద్యాధికారులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ,హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్ మూర్తి, సిఒ భగవాన్‌దాస్, ఎఎన్ఎం పద్మావతి, మహిళా పోలీస్ రామాంజనమ్మచ అంగన్వాడీ కార్యకర్తలు అన్నపూర్ణమ్మ, జయమ్మ, చంద్రకళావతమ్మ, లక్ష్మీ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల పోస్టర్లు విడుదల

అనంతపురం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 9వ తేదీన నగరంలోని 2వ రోడ్డు మసీదు వద్ద అమ్మ సిల్వర్ ప్యాలెస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ముగ్గుల పోటీలకు సంబంధించి వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా 9వ తేదీ ఉదయం 7 నుంచి 8 గంటల వరకు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో మహిళలు పాల్గొనవచ్చన్నారు. ప్రథమ బహుమతిగా రూ.7116, ద్వితీయ బహుమతిగా రూ.5116, తృతీయ బహుమతిగా రూ.3116 అందజేస్తామన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని చెప్పారు. మహిళలె తమ పేర్లను 90523 81141, 93818 89493 నెంబర్లకు ఫోన్‌చేసి ముందుగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామల అనిల్ గౌడ్, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి, వైసిపి మహిళలు సుజాత రెడ్డి, భారతీ రెడ్డి, లక్ష్మీనారాయణమ్మ, భారతి, జయమ్మ, నాయకులు అమర్నాథ్ రెడ్డి, హరినాథ్, శివ గౌడ్, జగదీష్ గౌడ్, భాస్కర్ గౌడ్, మహేష్ గౌడ్, ప్రదీప్ సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం సిటీ : అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన 2023 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య చేతులమీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను పరిశీలిస్తూ కాలెండర్లు జాతీయ భావాలు తెలియపరిచే దృశ్యాలు చక్కగా పొందుపరిచారన్నారు. క్యాలెండర్‌లో గురుశిష్యుల అనుబంధాన్ని తెలియజేసే విధానం బాగుందని మెచ్చుకున్నారు.

ఓట్ల తొలగింపుపై విచారణ

- కేంద్ర ఎన్నికల అధికారి జిల్లాకు రాక
- ఉరవకొండలో పర్యటన
- చీకలగురికిలో ఓట్ల తొలగింపుపై ఆరా

ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయంలో విచారణ చేస్తున్న కేంద్రం ఎన్నికల సంఘం ముఖ్య కార్యదర్శి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, ఉరవకొండ

ఓట్ల తొలగింపు అంశంపై విచారణకు కేంద్ర ఎన్నికల ముఖ్య అధికారి అవినాశ్ కుమార్ బుధవారం నాడు జిల్లాకు విచ్చేశారు. ఢిల్లీ నుంచి బెంగళూరుకు విమానాశ్రయంలో వచ్చిన ఆయన నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకున్నారు. అక్కడి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఉరవకొండ ఎమ్మెల్యే పిఎసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అవినాశ్ కుమార్‌ను కలసి ఓటర్ల తొలగింపు అంశంపై మరిన్ని వివరాలను అందజేశారు. అనంతరం ఎన్నికల అధికారి ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించారు. ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, విఆర్ఒలతో సమావేశమై ఓటర్ల జాబితాపై సమీక్ష జరిపారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తన నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగినట్టు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఆధారాలతో వివరాలను అందజేశారు. విడపనకల్లు మండలంలోని చీకలగురికి గ్రామంలో కొంత మంది ఓటర్ల పేర్లను తొలగించినట్టు ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడంతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎన్నికల సంఘం ముఖ్య అధికారి అవినాశ్ కుమార్ బుధవారం జిల్లాకు వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు సందర్భంగానూ కేశవ్ మరిన్ని ఆధారాలను చూపించినట్టు సమాచారం. గురువారం కూడా ఎన్నికల సంఘం అధికారి ఇక్కడే ఉండి విచారణ చేపట్టే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

అధికారుల్లో గుబులు

ఎన్నికల సంఘం అధికారులు నేరుగా రంగంలోకి దిగి విచారణ చేపట్టడంతో అధికారుల్లోనూ గుబులు మొదలైంది. ఇప్పటికే ఇద్దరు సిబ్బందిపై వేటు వేశారు. దీనిపై ఇతర ప్రాంతాల్లోనూ ఫిర్యాదులందే అవకాశాలున్నాయి. దీనిపైనా విచారణ జరిగితే చర్యలు ఏ రకంగా ఉండనున్నాయన్న గుబులు అధికారుల్లో రేకెత్తుతోంది.

తొలగింపులో నిబంధనలు పాటించలేదు

ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఓటర్ల మార్పులు, చేర్పుల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ఎటువంటి నిబంధనలూ పాటించలేదని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఇళ్ల వద్దే ఉంటున్నా తమ పార్టీకి చెందిన వారిని లేరని చెబుతూ ఓట్లను తొలగించారని తెలిపారు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టిపట్టనట్టు ఉన్నారని చెప్పారు. దీన్ని ఆధారాలతో కేంద్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. సాధారణంగా ఓట్ల తొలగింపు జరగాలంటే ముందుగా సంబంధిత వ్యక్తి సమాచారిన్ని అందివ్వాల్సి ఉంటుందన్నారు. ఫోన్ మెసేజ్‌గానీ, మెయిల్ ద్వారాగానీ సమాచారమివ్వాల్సి ఉందన్నారు. అదీ లేకపోతే ఇంటికి నేరుగా నోటీసు అందజేయాల్సి ఉంటుందన్నారు. అవి లేకుండానే ఇళ్ల వద్ద ఉంటున్నా లేనట్టుగా బిఎల్ఒలోనే సంతకాలు చేసి తొలగించారని వివరించారు. ఈ రకంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు ఆరు వేల మంది ఓటర్లను టిడిపికి చెందిన వారంటూ తొలగించారన్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులను కోరినట్టు చెప్పారు.

వైఎస్సార్ బీమాతో పేదలకు ధీమా

నగర మేయర్ మొహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

వైఎస్సార్ బీమా పేదలకు ధీమాగా నిలుస్తోందని నగర మేయర్ మొహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 48వ డివిజన్ పరిధిలో నివసిస్తున్న వెంకటేష్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతుని కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.4.90 లక్షలు మంజూరు అయింది. బుధవారం మతుని కుటుంబానికి బీమా చెక్కును మేయర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ కుటుంబ పెద్ద మతి చెందితే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో సిఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ.లక్ష సాయాన్ని బాదిత కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా సాయం అందుతోందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాసులు, అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు రామచంద్ర, రంగా, సచివాలయ సిబ్బంది, బీమా మిత్రలు పాల్గొన్నారు.

బీమా చెక్కును అందజేస్తున్న మేయర్ వసీం

ఫిష్ ఆంధ్రా కేంద్రాన్ని పరిశీలించి, నిర్వాహకులతో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ నాగలక్ష్మి

జిల్లా వ్యాప్తంగా ఫిష్‌ఆంధ్ర యూనిట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో మత్స్య రంగాన్ని అభివద్ధి చేసేందుకు మంజూరు చేసిన 42 ఫిష్ ఆంధ్ర యూనిట్లను త్వరితగతిన ఏర్పాటయ్యేలా చూడాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ వద్దనున్న ఫిష్ ఆంధ్ర యూనిట్‌ను కలెక్టర్ సందర్శించారు. ఇప్పటి వరకూ జిల్లాలో 6 యూనిట్లు ఏర్పాటు చేశామని, ఈ నెల 10వ తేదీ నాటికి కనీసం 14 ఫిష్ ఆంధ్రా యూనిట్లను గ్రౌండింగ్ చేయడం లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద చేపల మంజూరైన వాహనాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఫిషరీస్ డీడీ శాంతి, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పక్కీరయ్య, ఫిష్ ఆంధ్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

అరాచక వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపుదాం

మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్ర గౌడ్

ప్రజాశక్తి-గుత్తి

అవినీతి, అరాచకాలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్ర గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని తురకపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తోన్న అక్రమాలు, దౌర్జన్యాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేవని సామాన్యులు బతికేందుకు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని జగన్‌కు రాష్ట్రాన్ని పాలించే హక్కు లేదన్నారు. ఏపీ రాష్ట్రానికి రాజధాని లేకుండా జగన్ పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సైకిలు గుర్తుకు ఓటు వేస్తే టిడిపి అధికారంలోకి వస్తుందని చంద్రబాబు నాయుడు సీఎం అయి ప్రజల కష్టాలు తీరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ గౌడ్, నాయకులు ఆర్.హరినాథ్ గౌడ్‌చ అనిల్ గౌడ్, మండల, పట్టణ కన్వీనర్లు బర్దివలి, రవి శంకర్ గౌడ్, టౌన్ బ్యాంకు అధ్యక్ష, ఉపాధ్యక్షులు జిలాన్, కష్ణ. సర్పంచి భరత్,ఎంపీటీసీ నారాయణ స్వామి. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ వీరేష్, నాయకులు దిల్కాశీనా, మహ్మద్ అలీ, అగ్గి రాముడు, సాంబ, హనుమంత రెడ్డి, రమేష్, మాజీ సర్పంచిలు నాగేంద్ర, శ్రీనివాస్ చౌదరి, వెంకటరాముడు, నరసింహులు, తిరుపాలు, వైకుంఠ, స్థానిక నాయకులు భరత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుప్పంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార రథాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ గుత్తి పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. గాంధీ కూడలిలో మాజీ ఎమ్మెల్యే, నాయకులు, కార్యకర్తలు బైఠాయించారు. రాకపోకలను అడ్డుకొని రాస్తారోకో నిర్వహించారు.

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

పంచాయతీ కార్యదర్శిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేయాలని నిరస

వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

పంచాయతీ కార్మికులను కులం పేరుతో దూషించిన కార్యదర్శిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట కెవిపిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించాలని వినతి చేయడానికి వెళ్లిన కార్మికులను పంచాయతీ కార్యదర్శి కులంపేరుతో దూషించారన్నారు. మీరు ఉద్యోగం వదులుకొని వెళ్తే మరొకరు వస్తారని కులంపేరుతో అవమానకరంగా మాట్లాడారన్నారు. వేతనాలు ఇచ్చేదే లేదు. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరించాడన్నారు. పంచాయతీ కార్యదర్శి కుల వివక్షను, అంటరానితనాన్ని పాటిస్తూ కార్మికులను అవమానాలకు గురిచేస్తున్నాడన్నారు. కులంపేరుతో కార్మికులను దూషించిన పంచాయతీ కార్యదర్శి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఒకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.కుల్లాయప్ప, సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర, నెట్టికంటయ్య, రైతుసంఘం నాయకుడు సంజీవరెడ్డి, పుల్లయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు నాగేష్, ఎర్రినాగప్ప, ఎర్రకొండప్ప, సుబ్రహ్మణ్యం, కొండన్న, నాగరాజు, బాలప్ప, రఘువీర, వెంకటలక్ష్మి, కుల్లాయమ్మ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య' విద్యార్థుల విజయభేరి

అనంతపురం : ఎన్‌టిఎస్ఒ ఫలితాలలో అనంతపురం జోన్‌కి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారాని ఎజిఎం సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య సి అండ్ ఎం బ్యాచ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. కచ్చితమైన పాఠ్య ప్రణాళిక, ప్రణాళికా బద్ధమైన శిక్షణ, అత్యంత అనుభవం గల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం వల్ల విజయం సాధ్యమయిందని పేర్కొన్నారు. ఇందులో ఎంటిఎస్ఒకు 882 మంది, ఎస్‌టిఎస్ఒకు 807 మంది, ఇటిఎస్ఒకు 763 మంది, జిటిఎస్ఒకు 758 మంది, ఎటిఎస్ఒకు 448 మంది మొత్తం 3658 మంది విద్యార్థులు రెండవ లెవెల్‌కు అర్హత సాధించారని తెలిపారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సిపిఎం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పుట్లూరు

సిపిఎం 2023 నూతన క్యాలెండర్‌ను కడవకల్లు గ్రామంలోని బిసి కాలనీలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణమూర్తి, సిపిఎం మండల కార్యదర్శి విటి.రామాంజినేయులు, మండల సహాయ కార్యదర్శి ఎస్.సూరి, సిపిఎం నాయకులు గుత్తా వెంకట చౌదరి, వి.వెంకటశేఖర్, టి.పెద్దయ్య, బి.భాస్కర్‌రెడ్డి, టి.రేణుకమ్మ, నాగపుల్లయ్య, ఎస్.పుల్లయ్య, నాగమునీంద్ర, పెద్ద రాజ తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవోను ఉపసంహరించుకోవాలి

తాడిపత్రిలో వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

రోడ్లపై ధర్నాలు, ర్యాలీలు నిర్వహించరాదని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబరు 1ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు జగన్ మోహన్ రెడ్డి, ఉమా గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు, సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రాజారాంకు వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లపై ధర్నాలు, ర్యాలీలు నిర్వహించరాదని జీవో జారీ చేసిందన్నారు. మంగళవారం ఉదయం నుండే అన్ని ప్రాంతాల పోలీస్‌స్టేషన్ల పరిధిలో యాక్ట్ 30 సెక్షన్ అమలులోకి తెచ్చిందన్నారు. ఇప్పటికే 144 సెక్షన్, 30 సెక్షన్ నిరంతరం అమలు చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలని కప్పిపుచ్చుకోవడానికి బ్రిటీష్ కాలంనాటి జీవో నెంబర్ 1ని తీసుకురావడం సరికాదన్నారు. ఈ జీవో అధికార పార్టీకి ఉపయోగపడే విధంగా రూపొందించిందే తప్ప మరొకటి కాదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు, వెల్ఫేర్ బోర్డ్ ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు అందకపోగా రూ.1200 కోట్లను ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. వీటన్నిటిపై ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టే ర్యాలీలు, ధర్నాలు నిర్వహించకుండా జీవో ఒకటిని జారీ చేసిందన్నారు. తక్షణం జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలు, ప్రజాసంఘాలు మమేకమై పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంతరెడ్డి, రాజు, రామాంజనేయులు, రవికుమార్, రైటర్ బాబు, వన్నూరప్ప, నాగరాణి, జెరీనా, సంధ్య బాయి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : రాష్ట్రంలో రోడ్లపై సభలు, ర్యాలీలను నిషేధిస్తూ వైసిపి ప్రభుత్వం తెచ్చిన చీకటి జిఒ నెం 1 ని రద్దుచేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి సర్కారు తెచ్చిన జిఒ నెం 1 రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పట్టణ కమిటీ నాయకులు మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ కూడలిలో బుధవారం నిరసన తెలిపారు. అనంతరం జిఒ ప్రతులను దహనం చేశారు. చీకటి జీవోను రద్దుచేయాలని, లేనిపక్షంలో అన్ని ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, మండల కార్యదర్శి రాము రాయల్, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సురేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

నార్పల : రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అప్రజాస్వామిక పాలన సాగిస్తున్నారని టిడిపి నాయకులు ఆకుల విజయ్‌కుమార్ బాబు ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ అనుమతి లేనిదే ర్యాలీలు, సభలు నిర్వహించరాదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి, తాను అధికారంలోకి వచ్చాక ఇతరులెవ్వరూ తన అనుమతి లేనిదే రాష్ట్రంలో పర్యటనలు, సభలు నిర్వహించకూడదని చెప్పడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : రిలయన్స్ డిజిటల్ పైన, 2వ ఫ్లోర్, సుభాష్‌రోడ్డు, క్లాక్‌టవర్ దగ్గర, అనంతపురం.
చలపతి ఎన్‌క్లేవ్, ఫస్ట్‌ఫ్లోర్, పరిగేల్ బస్టాప్ దగ్గర, హిందూపూర్
యాదవ స్ట్రీట్ మెయిన్‌రోడ్డు, సబ్‌జైల్ ఎదురు, ధర్మవరం
రాయదుర్గం :లక్ష్మీబజార్, అనంతపురం మెయిన్‌రోడ్డు, ఎపిజిబి బ్యాంక్ దగ్గర,రాయదుర్గం

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 23.01.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 2777.66 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుచున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

IN THA COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
O.S.NO:715/2021.

Between:
P.Ramesh Chandra Babu ...Plaintiff
And
B.Raja Gopal (Died) by his Legal Heirs
1.B.Jaya Sudha, 2.B.Nirosha ...Defendants

NOTICE TO DEFENDANT NO:1&2
D1: B.Jaya Sudha W/o B.Raja Gopal
D2: B.Nirosha D/o B.Raja Gopal
Both are R/at Flae No:404, A-Block, 4th Floor, Paradise Apartment, Shirdi Nagar, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 23-01-2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజర్రై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వు మేరకు)
DABBARA NARAYANA SWAMY,
ADVOCATE, ANANTHAPURAMU.
CELL:9848079318

ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడ మేమనగా నా క్లయింటు అయినటువంటి శ్రీమతి దలవాయి గోవిందమ్మ w/o డి.వెంకటరాముడు తన ఆస్థికి సంబంధించినటువంటి లింకు దస్తావేజు పోగొట్టు కొనియున్నారు. సదరి దస్తావేజు మహారాజశ్రీ సబ్ రిజిస్ట్రార్, అనంతపురం ఆఫీసు నందు డాక్యుమెంటు నెం:9928/2004 గా రిజిస్టర్ అయివున్నది. ఈ దస్తావేజుకు సంబంధించి నా క్లయింటు Sub Inspector of Police, Rural Police Station, Ananthapuramu వారికి కంప్లైంటు ఇవ్వగా వారు తగు ప్రయత్నములు దస్తావేజును వెతుకుటకు చేసియున్నారు. అంతట ఆ దస్తావేజు లభించక, అందుకు సంబంధించి Certificate, 23-12-2022 వ తేది నందు జారీ చేసియున్నారు. ఇప్పుడు నా క్లయింటు తన ఆస్థిపై శ్రీ లక్ష్మి ప్రగతి Macc Society Pvt.Ltd నందు తనఖా ఉంచి Mortgage Lone పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. కనుక దీనిపై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో నన్ను గాని, నా క్లయింటుని గాని ఈ ప్రకటన వెలువడిన (15) రోజులలోపు సంప్రదించగలరు.

SCHEDULE
Ananthapuramu R.D. and S.R.D with in Kakkalapalli Village Polam, Kakkalapalli Panchayat area covered with in Sy.no: 331/1, A.C. 9.69 - out of this -A.C.9.54-out of this - A.C. 0.05 cents - Plot no:8-out of this-on the northern side-A.C.0.02 1/2 cents.
Bounded by:
East: Road, West: Plot no:116, South: Another 2 1/2 cents in the same plot, North: Plot no:7, Total extent: 121.00 Sq. Yards.

J.ABHILASH,
Advocate, Ananthapuramu
Cell:9182247141.

IN THA COURT OF THE SENIOR CIVIL JUDGE, GOOTY.
I.A.NO:178/2022 in O.S.NO:12/2022.

Between:
A.Gopal Reddy S/o A.Muthyala Reddy Resident of Ramaraju Palli village, Pamidi Mandal, Ananthapur Dist. ...Petitioner/Plaintiff
And
V.Lakshmi Reddy ...Respondent/Defendant

NOTICE TO RESPONDANT
To,
V.Lakshmi Reddy S/o Pulla reddy Resident of Ramaraju Palli village, Pamidi Mandal, Ananthapur Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 06-01-2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజర్రై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
బి.జయరామిరెడ్డి అడ్వకేట్, అనంతపురం,
సెల్:9440514024

IN THA COURT OF THE SENIOR CIVIL JUDGE, GOOTY.
O.S.NO:12/2022.

Between:
A.Gopal Reddy S/o A.Muthyala Reddy Resident of Ramaraju Palli village, Pamidi Mandal, Ananthapur Dist. ...Plaintiff
And
V.Lakshmi Reddy ...Defendant

NOTICE TO DEFENDANT
To,
V.Lakshmi Reddy S/o Pulla reddy Resident of Ramaraju Palli village, Pamidi Mandal, Ananthapur Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 06-01-2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజర్రై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
బి.జయరామిరెడ్డి అడ్వకేట్, అనంతపురం,
సెల్:9440514024

అంధ విద్యార్థులు బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి

నగర మేయర్ మొహమ్మద్ వసీం, జెడ్‌పి చైర్‌పర్సన్ గిరిజమ్మ

విజేతలకు కప్పు అందజేస్తున్న మేయర్, జెడ్పి చైర్‌పర్సన్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అంధ విద్యార్థులు బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలని నగర మేయర్ మహమ్మద్ వసీం, జెడ్పీ చైర్‌పర్మన్ గిరిజమ్మ అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని నగరంలోని పిటిసి మైదానంలో జెడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మతో కలసి కృష్ణ కళామందిర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో మేయర్ వసీం, జడ్పీ చైర్మన్ గిరిజమ్మ లు మాట్లాడుతూ అంధుల ఆరాధ్య దైవం, గురువు లూయిస్ బ్రెయిలీ అన్నారు. అంధులకు లిపి కనుగొని వారి విద్యాభివృద్ధికి ఎంతో కషి చేసిన గొప్ప వ్యక్తి లుయీ బ్రెయిలీ అని కొనియాడారు. లూలూబ్రెయిలీ స్వశక్తి, పట్టుదలతో అంధులు చదివేందుకు బ్రెయిలీ లిపిని తయారు చేశారనన్నారు. అంధులు మనోధైర్యంతో ముందుకుసాగాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైతం అంధులు, వికలాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంధ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జలంధర్ రెడ్డి, వెంకటనారాయణ, ఏడీ అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

నార్పల : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేతుల మీదుగా నూతన పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఉండగా పింఛన్ల కోసం ఎవరి దగ్గరికీ వెళ్లి చేతులు కట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం అంతకన్నా లేదని అన్నారు. మీ ఇళ్ల దగ్గరకే వచ్చి పింఛను ఇవ్వడం ప్రజాస్వామ్య చరిత్రలో ఎక్కడా లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె స్థానిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో నిర్వహించిన గ్రామ వాలంటీర్లు, బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర మధ్యతరహా, సూక్ష్మ పరిశ్రమల డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ హరిత రాజగోపాల్, ఎంపిపి నాగేశ్వరావు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, వైసిపి ఎస్సీ రాష్ట్ర కార్యదర్శి చామలూరు రాజగోపాల్, సర్పంచి సుప్రియ, ఉప సర్పంచి శ్రీరాములు, వైస్ ఎంపిపిలు పాల్గొన్నారు.

పుట్లూరు : స్థానిక ఐకెపి కార్యాలయంలో నూతన పింఛన్లను ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, సర్పంచులు రామాంజనేయరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామాంజులరెడ్డి, ఓబులేసు, రవిచంద్రారెడ్డి, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం, జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్

యువశక్తి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అనంతపురం

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్.. ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం మాట తప్పి యువత భవితను నిర్వీర్యం చేసిందన్నారు. ఇంతవరకు చెప్పుకోదగ్గ ఒక జాబ్ క్యాలెండర్ కూడా విడుదల కాలేదన్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక వేలాదిమంది నిరుద్యోగులు నిరాశ నిస్పృహలో ఉన్నారన్నారు. వారందరికీ అండగా నిలిచేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందుకు రావడం శుభ పరిణామమని జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సప్తగిరి సర్కిల్లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 12వ తేదీన రణస్థలం వేదికగా మన యువత.. మన భవిత కోసం నిర్వహిస్తున్న యువశక్తి కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఆసక్తిగల యువత పాల్గొనందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేకమైన ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడి కేటాయించామన్నారు. వాయిస్ రికార్డర్ ద్వారా పనిచేసే ఈ ఫోన్ నెంబర్లు యువతీ యువకులు ఏ అంశం మీద మాట్లాడాలని అనుకుంటున్నారో క్లుప్తంగా వాయిస్ రికార్డ్ చేసి చెప్పవచ్చన్నారు. ఈ మెయిల్‌కు రికార్డ్ చేసి పంపవచ్చన్నారు. ఆ వివరాలను పరిశీలించి పార్టీ కార్యాలయం నుంచి వారికి తగిన సమాచారం వస్తుందన్నారు. పేరు వివరాలను ఫోన్ నెంబర్ 080 69932222, ఈ-మెయిల్ విఆర్‌విత్‌జెఎస్‌పికె@ జనసేనపార్టీ.ఒఆర్‌జికు పంపాలని కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఈ నెల 12న రణస్థలం వేదికగా గుండె గొంతుక వినిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, ప్రాంతీయ మహిళా కమిటీ సభ్యులు పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, ఐటి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, ముప్పూరి కృష్ణ, విజయ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శులు రోళ్ల భాస్కర్, మేదర వెంకటేష్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో కోతలు

ఇదేం ఖర్మ..కార్యక్రమంలో మాజీ మంత్రి కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

సాంకేతిక కారణాల నెపంతో సంక్షేమ పథకాలలో కోతలు విధిస్తూ సామాన్య ప్రజలను ప్రభుత్వం అవస్థలకు గురిచేస్తోందని మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు ఆరోపించారు. రాయదుర్గం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అర్హులైనప్పటికీ సాంకేతిక కారణాల సాకు చూపి పింఛన్లు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన అభ్యర్థించారు. సంక్షేమ పాలన, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. అన్ని రకాల ధరలు పెంచేసి పేద ప్రజల నడ్డి విరిచేలా ప్రభుత్వం పాలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, టిడిపి నాయకులు వీరేష్, సోమశేఖర్, గిరిధర్, హనుమంతు, తిమ్మారెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అరాచక పాలనలో పౌరుల హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. బుధవారం ఆయన రాయదుర్గం పట్టణంలో 21వ ఎన్నికల వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడును తన సొంత నియోజకవర్గం కుప్పంలో ప్రజలను కలుసుకోకుండా పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఓటమి భయంతోనే జగన్ ఇలాంటి కుతంత్రాలకు తెగబడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 1ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు సొంత నియోజకవర్గంలో సభలు పెట్టకుండా, ప్రజలను కలవకుండా ఆంక్షలు విధించడంపై మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకుంటున్న జగన్‌రెడ్డి రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంత రెడ్డి, హనుమంతు, వార్డు ఇన్‌ఛార్జి రామాంజి, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు వెంకటేశులు, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పయ్య, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జమీల్‌ఖాన్, మాజీ కౌన్సిలర్లు సుమలత, వెంకటేశులు, ఎస్సీసెల్ మల్లి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

గన్నెవారిపల్లి కాలనీ, ఆవులతిప్పాయిపల్లి గ్రామ సమీపంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. గన్నెవారిపల్లి కాలనీలో సాయిలక్ష్మీ అపార్ట్మెంట్ తదితర వీధుల్లో దాదాపు రూ.18 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ డ్రెయిన్‌లకు ఎమ్మెల్యే పెద్దారెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగారావు ఈవోఆర్డీ జిలాన్ బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీరాములుచ జేఈ ఐజయ్య, జెడ్పిటిసి రమణమ్మ, ఎంపీటీసీ సగర రవికుమార్, వైసిపి మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు సూర్యనారాయణరెడ్డి, గురుప్రసాద్ కంబయ్య, రామ్‌శేఖర్, సాగర్ రెడ్డి, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటిని సంరక్షించుకుందాం..

వర్షపు నీటిని సంరక్షించుకుంటే వ్యవసాయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చే పరిస్థితులు ఉండవని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని ఆలూరు గ్రామ పరిసరాల్లో దాదాపు 1,516 వందల హెక్టార్ల పరిధిలో డ్వామా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కృషి యోజన 2.0 పథకం ద్వారా సహజ వనరుల యాజమాన్య పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఆవుల తిప్పాయిపల్లి సమీపంలోని కొండ కింద భాగంలో వాటర్ షెడ్ అభివద్ధి విభాగం ఆధ్వర్యంలో కందకాల పనులకు భూమిపూజ చేసి పనులు మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో డ్రామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి, ఎపిడి వెంకటరత్నం, పిఒ పెద్ద ఈశ్వరయ్య, జేఈ శ్రీనివాసరెడ్డి, టీవోలు శివనాథరెడ్డి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొత్త పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-గుంతకల్లు

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో పింఛన్ల వారోత్సవాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో 393 కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. వాటిని మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన జరగనున్న కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి లబ్ధిదారులకు అందజేస్తారన్నారు. ప్రభుత్వం పెంచిన పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ చైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, 34 సచివాలయాల సిబ్బంది, కొత్త పింఛను లబ్ధిదారులు హాజరు కావాలన్నారు.

బీ.ఫార్మసీ పరీక్ష కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జేఎన్టీయూ అనుబంధ ఓటీపీఆర్ఐ కళాశాలలో జరుగుతున్న బి.ఫార్మసీ నాల్గవ సంవత్సరం మొదటి సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షల కేంద్రాన్ని జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పరీక్షల నిర్వహణ ఎలా జరుగుతోందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పరీక్షల నిర్వహణ నిబంధనలు తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. ఓటీపీఆర్ఐలో జరుతున్న వివిధ నిర్మాణాలను ఉపకులపతి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య బి.దుర్గాప్రసాద్, ఆచార్య అరుణకాంతి, ప్రిన్సిపల్ సి.గోపీనాథ్, డాక్టర్ అంకారావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని మన్రో సత్రం సమీపంలో 44 జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. పట్టణానికి చెందిన ఎన్‌టివి విలేకరి రఫీ, కెఎస్‌కె ట్యూషన్ల నిర్వాహకుడు సునీల్ కుమార్ రహదారి దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు.

ఆక్రమణకు గురైన తన భూమిని ఇప్పించాలని వినతి

బుక్కరాయసముద్రం : ఆక్రమణకు గురైన తన భూమిని ఇప్పించాలని బాధితుడు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దళితుడు పెద్దన్న కుమారుడు ఇ.నాగేశ్వరరావు రోటరీపురం నందు సర్వే నంబర్ 228 /1లో రెండు ఎరాల భూమి ఉంది. ఈ భూమిని గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారైన అంకిరెడ్డి, గురువారెడ్డి ఆక్రమించుకుని పదేళ్లుగా సాగు చేసుకుంటున్నారు. ఆక్రమణకు గురైన తన పొలాన్ని ఇప్పించాలని బాధితుడు తహశీల్దారు, ఆర్డీవో, కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమాల్లో వినతి చేశారు. ఆ భూమి నాగేశ్వరరావుకు చెందిందని, వారు సాగులోకి పోవచ్చని కోర్టు కూడా తీర్పు ఇచ్చింది. దీంతో బాధితుడు బుధవారం పోలీసులను ఆశ్రయించాడు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు రెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి నాగేశ్వరరావు పొలాన్ని పరిశీలించారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

బొమ్మనహాల్ : మండలంలోని శ్రీధర్‌ఘట్ట, ఉద్దేహాళ్ కోఆపరేటివ్ సొసైటీల యందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వరి ధాన్యం కొనుగోలు కోఆర్డినేటర్ నీలమయ్య తెలిపారు. బుధవారం ఆయన స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు దళారుల చేతిలో మోసపోకుండా వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధికారి చంద్రమోహన్, తహశీల్దార్ బొమ్మన శ్రీనివాసులు, ఆర్ఐ బాలకృష్ణ, డిప్యూటీ తహశీల్దార్, అధికారులు పాల్గొన్నారు.

బొమ్మక్కపల్లిలో గడప గడపకూ..

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని బొమ్మక్కపల్లి గ్రామంలో గడప గడకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విప్ కాపు రామచంద్రారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిని లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విద్యావతి జెడ్పిటిసి మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, బోర్‌వెల్స్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

పుట్లూరు మండలంలో ఎంపీ రంగయ్య పర్యటన

పుట్లూరు : పుట్లూరు మండలంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య బుధవారం పర్యటించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమై మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన పలు సమస్యలపై అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారమార్గం చూపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాఘవరెడ్డి, ఎంపీడీవో యోగానందరెడ్డి, తహశీల్దార్ సుమతి, హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకున్ని పరామర్శించిన ఎంపీ

గుత్తి : వైసీపీ పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరాను అనంతపురం ఎంపీ తలారి రంగయ్య బుధవారం పరామర్శించారు. హుస్సేన్ పీరా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొంది గుత్తికి వచ్చారు. దీంతో హుస్సేన్ పీరా నివాసానికి ఎంపీ వెళ్లి ఆయన్ను పరామర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-**రాయదుర్గం :** చంద్రబాబు ఇటీవల నిర్వహించిన బహిరంగ సభల్లో 11 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల నిరసిస్తూ బుధవారం రాయదుర్గంలో శాంతి ర్యాలీ జరిగింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి ఆధ్వర్యంలో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నుండి వినాయక కూడలి వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో చంద్రబాబు గోదావరి పుష్కరాల సందర్భంగా పబ్లిసిటీ పిచ్చి వల్ల 29 మంది ప్రాణాలు కోల్పోగా, ఇటీవల కందుకూరు, గుంటూరులలో బహిరంగ సభల్లో 11 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. దీంతో ప్రభుత్వం రహదారుల్లో, రోడ్డు మార్జిన్లలో బహిరంగ సభలు నిర్వహించడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు తీసుకురాగా దీనిని చంద్రబాబు ప్రశ్నించడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షులు పోరాలు శిల్ప, ఉపాధ్యక్షులు వలీబాషా, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, గుమ్మగట్ట జడ్పిటిసి సభ్యులు మహేష్, మున్సిపల్ వార్డు సభ్యులు శారద, శ్రీలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, డిష్ గోవిందా, వన్నూరుస్వామి, ఫకృద్దీన్, అజయ్ కుమార్, గోవిందరాజులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ : గ్రామ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు..వైసిపి బలోపేతానికి కృషి చేయాలని ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసులు, యువనేత వై.ప్రణయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఉరవకొండలోని వీరశైవ ఫంక్షన్ హాల్‌లో గ్రామ సచివాలయాల కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, వైసిపి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి కొండంత బలం అన్నారు. పార్టీలకుచ వర్గాలకు, కులమతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా లబ్ధి జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, జెడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, పట్టణ అధ్యక్షుడు బ్యాంకు ఓబులేసు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్లూరు ఎస్ఐగా వెంకటప్రసాద్

పుట్లూరు : పుట్లూరు ఎస్ఐగా వెంకటప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గురుప్రసాద్‌రెడ్డిని అనంతపురం స్పెషల్ బ్రాంచికి బదిలీ చేశారు. దీంతో నార్పలలో విధులు నిర్వహిస్తున్న వెంకటప్రసాద్‌ను పుట్లూరుకు బదిలీ చేశారు.

ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి

ఉరవకొండ : రబీ సీజన్లో సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఉరవకొండ ఎడిఎ పద్మజ పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండ మండల శివారులో రైతు రామకృష్ణారెడ్డి సాగుచేసిన సన్‌ఫ్లవర్, పప్పుశెనగ తదితర పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు వారి పరిధిలో ఉన్న రైతులందరికీ 100 శాతం ఈ క్రాఫ్ట్ నమోదు చేసే విధంగా కషి చేయాలని ఆదేశించారు. రైతులు ఈ క్రాప్ నమోదు చేస్తే ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలకు, అతివృష్టి,అనావృష్టి జరిగినప్పుడు ప్రభుత్వ అందించే సహాయ సహకారాలకు అర్హులవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరికల్చర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి, రైతులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

పెద్దవడుగూరు : నకిలీ విత్తనాలు, అధిక వర్షాల వల్ల పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు దస్తగిరి డిమాండ్ చేశారు అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాలో మండల రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేల ఎకరాల్లో పత్తి పంట వేసి రైతులు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. పత్తి రైతులకు ఎకరాకు రూ.60 వేలు నష్టపరిహారంగా ఇవ్వాలని, నకిలీ విత్తనాలు విక్రయించిన కంపెనీలపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.